వనదేవతల జాతరకు వేళాయె

- నేడు గద్దెపైకి రానున్న సారలమ్మ
- జిల్లా వ్యాప్తంగా జాతర్ల వద్ద ఏర్పాట్లు పూర్తి
- అమ్మవార్ల దర్శనానికి తరలిరానున్న భక్తులు

హుజూరాబాద్‌టౌన్/ వీణవంక/ శంకరపట్నం/ గంగాధర/కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 20: మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర నేపథ్యంలో జిల్లాలోని వనదేవతల గద్దెల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. నాలుగు రోజుల పాటు కొనసాగే జాతరలో 21న సారలమ్మ, 22న సమ్మక్క గద్దెలపైకి రానుండగా, భక్తులకు 23న వన దేవతల దర్శనం లభిస్తుంది. 24న పూజారులు తిరిగి వన ప్రవేశం చేయించడంతో జాతర ముగుస్తుంది. ఈ క్రమంలో అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఆయా చోట్ల జాతర కమిటీలు, అధికారుల ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు.

- హుజూరాబాద్ పట్టణ శివారులోని రంగనాయకులగుట్ట వద్ద జాతర జరుగనుండగా, హుజూరాబాద్ బస్టాండ్ నుంచి నేరుగా ఆటోలో వెళ్లవచ్చు. అలాగే పెద్దపాపయ్యపల్లి మీదుగా, రాంపూర్‌మీదుగా, కనుకులగిద్ద మీదుగా కూడా రావచ్చు. ఈ సారి పోలీసులు వన్ వే విధానం అమలు చేస్తున్నారు. ఈ జాతరకు సుమారు లక్షన్నర నుంచి రెండు లక్షల మందికిపైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేసి తగిన సౌకర్యాలు కల్పించారు. ఏర్పాట్లను తహసీల్దార్ కే విజయ్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు, హెచ్ ఈవో సాజిద్, ప్రతాప్, హుజూరాబాద్‌టౌన్ సీఐ రమేశ్ తదితరులు పరిశీలించారు. కాగా, ఏదైనా సమస్య ఉంటే జాతర ఇన్‌చార్జి అధికారి సుధాకర్, సెల్ నెంబర్ 9866440753, జాతర కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి, సెల్ నెంబర్ 9391739135లో సంప్రదించాలని సూచించారు.
- మినీ మేడారంగా ప్రసిద్ధి గాంచిన వీణవంక సమ్మక్క-సారలమ్మ జాతరకు ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేయగా, మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీవో మెరుగు శ్రీధర్, తహసీల్దార్ తిరుమల్‌రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతర ప్రాంగణం పక్కనే చెక్‌డ్యాం ఉండడంతో భక్తులకు స్నానాలకు, తాగడానికి ఎలాంటి నీటి కొరత ఉండదు. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి సైతం ఏటా సుమారు లక్షా 50 వేల మంది భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.

హుజూరాబాద్‌టౌన్: ముస్తాబైన సమ్మక్క-సారలమ్మ గద్దెలు

జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్ఐ వంశీకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

- మినీ మేడారం జాతరగా పేరు గాంచిన కేశవపట్నం సమ్మక్క-సారలమ్మ జాతరకు దాదాపు లక్ష మంది భక్తులు రానున్నట్లు నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు సైతం చేస్తున్నారు. జిల్లా కేంద్రం నుంచి వరంగల్ వైపు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న కేశవపట్నానికి ప్రతి 5 నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంటుంది. కేశవపట్నంలో దిగగానే జాతర గద్దెలు ఒక కిలోమీటర్ దూరంలో ఉంటాయి. కాలినడకన వెళ్లవచ్చు. ఆటోలు అందుబాటులో ఉంటాయి.
- గంగాధర మండలంలోని బూరుగుపల్లి, మధురానగర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న సమ్మక్క, సారలమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జాతర కమిటీ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. జాతరలో భాగంగా బుధవారం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, గురువారం సమ్మక్క గద్దెలపైకి వస్తారని వెల్లడించారు. శుక్రవారం అమ్మవార్ల దర్శనం, శనివారం దేవతల వనప్రవేశం, ఆదివారం తిరుగువారం ఉంటుందని తెలిపారు.
- కరీంనగర్ రూరల్ మండలం నగునూర్, ఇరుకుల్ల, హౌసింగ్‌బోర్డు కాలనీలో సమ్మక్క-సారలమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు ఆయా గ్రామాల జాతర కమిటీ సభ్యులు తెలిపారు.

రేకుర్తిలో..

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 20: నగరంలోని రేకుర్తిలో సమ్మక్క-సారలమ్మ జాతరకు సర్వం సిద్ధం చేశారు. గద్దెల వద్ద మంగళవారం కార్పొరేటర్లు సుధగోని మాధవీకృష్ణాగౌడ్, ఎదుల్ల రాజశేఖర్, జాతర కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్, ఈవో మారుతి ఆధ్వర్యంలో ఎదుర్కోళ్లు నిర్వహించారు. బుధవారం సారలమ్మను గద్దెపైకి తీసుకువస్తారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయంలో చలువ పందిళ్లు, భోజనాలు, పెయింటింగ్ పనులు చేపట్టారు. బల్దియా ఆధ్వర్యంలో రూ. 90 లక్షలతో స్నానాల ఘాట్, మూత్రశాలలు, లైటింగ్, పెండెంట్లు, మంచినీటి వసతి, హెల్ప్‌డెస్క్, సీసీ కెమెరాలు, ఇతర ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో 20 వరకు హుండీలను ఏర్పాటు చేయడంతో పాటు డిజిటల్ లావాదేవీల కోసం క్యూఆర్ స్కానర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో మారుతి తెలిపారు. జాతరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి సుమారు 4 లక్షల పైచిలుకు భక్తులు వచ్చే అవకాశం ఉంది. అలాగే, నగరంలోని హౌసింగ్ బోర్డుకాలనీ, చింతకుంట శివారులోని గద్దెల వద్ద జాతర కోసం ఏర్పాట్లు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ సాంబమూర్తి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కార్పొరేటర్లు సుధగోని మాధవీకృష్ణ గౌడ్, ఎదుల్ల రాజశేఖర్, జాతర కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్, ఈవో మారుతి కోరారు.

ఎదుర్కోలు ఉత్సవంలో భాగంగా కోయ పూజారికి కంకణం కడుతున్న జాతర కమిటీ చైర్మన్

ఏర్పాట్ల పరిశీలన

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 20: మేడారం జాతరను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల కోసం చేసిన ఏర్పాట్లను ఆర్టీసీ ఈడీ పీవీ మునిశేఖర్ మంగళవారం రాత్రి పరిశీలించారు. అనంతరం ఈడీ కార్యాలయంలో ఆర్ఎం సుచరిత, డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ, డీఎంలు మల్లేశం, మల్లయ్య, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఆర్టీసీ సిబ్బందికి భోజన సదుపాయం

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 20: మేడారం జాతరను పురస్కరించుకొని కరీంనగర్ రీజియన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ సిబ్బందికి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ మీల్స్ ఆన్ వీల్స్ సంస్థ సౌజన్యంతో ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కాగా, డిపో-1లో మంగళవారం ఆర్ఎం సుచరిత, లయన్స్ క్లబ్ సభ్యుడు రావికంటి కృష్ణకిశోర్ సిబ్బందికి భోజనం వడ్డించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ, డీఎంలు మల్లయ్య, మల్లేశం, లయన్స్ క్లబ్ సభ్యులు చింతల కిషన్ పటేల్, రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజు పాల్గొన్నారు.

ఆదాయ వనరులు కల్పించాలి

సైదాపూర్, ఫిబ్రవరి 20: పేద మహిళలను గుర్తించి, ఆదాయ వనరులు కల్పించి లక్షాధి దీదీలుగా తీర్చిదిద్దాలని అదనపు డీఆర్డీవో సునీత సూచించారు. మంగళవారం సైదాపూర్ స్త్రీశక్తి భవనంలోని సంతోషిమాత మండల సమాఖ్య కార్యాలయంలో సెర్ప్ సిబ్బంది వీవోఏలకు లక్షాధి దీదీ కార్యక్రమంపై డీపీఎం వంగ రవీందర్, ఏపీఎంలు తిరుపతి, కుమారస్వామి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు డీఆర్డీవో హాజరై మాట్లాడారు. గ్రామైక్య సంఘం పరిధిలో 80 మంది పేద మహిళలను గుర్తించి, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను రిసోర్స్ పర్సన్స్‌కు అప్పగించారు. ఇక్కడ ఎంఎస్ ప్రెసిడెంట్ రజిత, సీబీవో తిరుపతి, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME
★I, KUDIKALA RAMA DEVI, R/o. 12-281/2/B, Kakatiya Cly., Huzurabad, Karimnagar, TS. Changed My Name as MANCHIKATLA RAMADEVI, W/o. Manchikatla Bhasker.
NT-311773
★I, PEECHU SRINIVAS, S/o. Peechu Parthap Reddy, R/o. 2-19, Reddy Wada Galipalli, Ellanthakunta, Rajanna Dist., Sircilla, TS. Changed My Name as PEESU SRINIVAS REDDY, S/o. Peesu Parthap Reddy.
NT-311773
★I, BOMMIDI RAJAM, S/o. Bommidi Pedda Rajaiah, R/o. 4-66, Ramalachakkapeta, Metpally, Jagityal, TS. Changed My Name as BOMMIDI RAJAIAH.
NT-311773
★I, MUTHYALA NAVYA, W/o. Muthyala Bhanuchandar, R/o. 2-80, Malkapur, Boinpalli, Rajanna Sircilla, TS. Changed My Name as MUTYALA NAVYA, W/o. Mutyala Banuchender.
NT-311773

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 20: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం విజిలెన్స్ అండ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అట్రాసిటీ కేసుల్లో పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుపాలన్నారు. న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకున్నప్పుడే, నిందితులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. సీపీ అభిషేక్ మహంతి మాట్లాడుతూ, అట్రాసిటీ కేసులపై ఎప్పటికప్పుడు విచారణ చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్డీవో మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డీడీ నతానియేల్, మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆంజనేయులు, మేడి మహేశ్, రవి నాయక్, నర్సింగ్‌బాబు, ఏసీపీలు నరేందర్, వెంకటరమణ, శ్రీనివాసుజీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు మంచి పేరు తేవాలి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 20: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం మంగళవారం నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పట్టుదల, క్రమశిక్షణతో చదవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కంపెనీ తరపున స్కాలర్‌షిప్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఐఈవో జగన్మోహన్‌రెడ్డి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే రవీందర్ రెడ్డి, కరీంనగర్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ సత్య వర్ధన్ రావు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇన్‌చార్జి షరీఫ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల , మేయర్ సునీల్ రావు

నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దినం

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కార్పొరేషన్, ఫిబ్రవరి 20: నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దినట్లు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. నగరంలోని 25వ డివిజన్‌లో మంగళవారం ఆయన మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి పర్యటించారు. శివాజీనగర్‌లో సీసీ రోడ్డు, ఎస్‌డబ్ల్యూజీ పైపులైన్‌కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నగరంలో అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర అభివృద్ధి కోసం రూ. వందల కోట్ల నిధులు తెచ్చి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. కార్పొరేటర్ ఎడ్ల సరిత-అశోక్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు, అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

వనదేవతల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- మాజీ ఎంపీ వినోద్ కుమార్

గట్టుభూత్కూర్ వద్ద భక్తులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

గంగాధర, ఫిబ్రవరి 20 : సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ ఆకాంక్షించారు. మంగళవారం మండలంలోని గట్టుభూత్కూర్‌లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి వెళ్తున్న క్రమంలో ఎత్తు బంగారం కొనుగోలు చేస్తున్న భక్తులను చూసి తన వాహనాన్ని ఆపి వారితో మాట్లాడారు. మేడారంతో పాటు ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ కంకణాల రాజగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, ఎంపీటీసీ ద్యావ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు కంకణాల విజేందర్ రెడ్డి, వేముల దామోదర్, రామిడి సురేందర్, నాయకుడు నాగి శేఖర్ తదితరులు ఉన్నారు.

స్వామి వారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

వైభవంగా వసంతోత్సవం

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 20: మార్కెట్ రోడ్డు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం చూర్ణోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానం వైభవంగా జరిగింది. మహాపూర్ణాహుతి భక్తి భావాన్ని నింపింది. సాయంత్రం శ్రీపుష్పయాగం, ద్వాదశారాధన, సప్తావరణాలు, ధ్వజావరోహణ, ఏకాంతసేవ నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, కుటుంబసభ్యులు, వ్యవస్థాపక వంశపారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో ఉడుతల వెంకన్న, అర్చకులు లక్ష్మీనారాయణాచార్యులు, నాగరాజాచార్యులు, వేదపండితులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, వేంకటేశ్వర స్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం మార్క్‌ఫెడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

దవాఖానకు జాతీయ నాణ్యతా ప్రమాణాల గుర్తింపు

చిగురుమామిడి, ఫిబ్రవరి 20: ముల్కనూర్ పల్లె దవాఖానకు జాతీయ నాణ్యతా ప్రమాణాల గుర్తింపు లభించింది. సెప్టెంబర్, 2023లో ఆరోగ్య ఉప కేంద్రాన్ని కేంద్ర బృందం సందర్శించింది. పల్లె దవాఖానలో నార్మల్ డెలివరీలు, పిల్లల సంరక్షణ, ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సులు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, ఎమర్జెన్సీ ఎలిమెంట్స్, అంటువ్యాధుల నివారణ చర్యలు తదితర అంశాల్లో అందిస్తున్న వైద్య సేవలకు జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాల గుర్తింపు ఇచ్చింది. కాగా, పల్లె దవాఖానకు జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిన సందర్భంగా వైద్యాధికారి మాధురి, ఏఎన్ఎం మమత, మాలతి, ఆశ కార్యకర్తలను గ్రామస్తులు అభినందించారు.

పెండింగ్ స్కాలర్ షిప్‌లు చెల్లించాలని ధర్నా

కలెక్టరేట్, ఫిబ్రవరి 20: పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట మంగళవారం విద్యార్థులు ధర్నా చేపట్టారు. ధర్నాకు ఏబీవీపీ మద్దతు తెలుపగా, గంటకు పైగా ప్రధాన ద్వారం ఎదుట విద్యార్థులు బైఠాయించారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈవీఎంల గోదాం తనిఖీ

కలెక్టరేట్, ఫిబ్రవరి 20: కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోడౌన్‌ను మంగళవారం అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తనిఖీ చేశారు. ఇటీవల నిర్వహించిన మొదటి స్థాయి తనిఖీల్లో సాంకేతిక సమస్యలున్న పలు ఈవీఎంలు, వీవీ ప్యాట్లను హైదరాబాద్‌కు తరలిస్తుండగా పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట ఆయా పార్టీల ప్రతినిధులు సిరాజ్ హుస్సేన్, సత్తినేని శ్రీనివాస్, ఎడమ సత్యనారాయణరెడ్డి, మిల్కూరి వాసుదేవరెడ్డి, బర్కత్ అలీ, కళ్యాడపు ఆగయ్య, తదితరులున్నారు.

రైతు సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

హుజూరాబాద్ రూరల్, ఫిబ్రవరి 20: ప్రతి రైతు సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్ సూచించారు. మంగళవారం సింగాపూర్ రైతు వేదికలో హుజూరాబాద్ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ప్రథమ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏడీఏ సునీత, సంఘం చైర్మన్ బద్దం రాజేశ్వర్‌రెడ్డి, సీఈవో సాయి, జీడీఏ ఎఫ్‌టీసీ చత్రూనాయక్, ఏవో సునీల్ రెడ్డి, సీఎస్ఏ సభ్యుడు యాదవరెడ్డి, ఎంసీఎక్స్ మేనేజర్ వెంకట్ కుమార్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

శంకరపట్నం, ఫిబ్రవరి 20: మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని మంగళవారం జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్ సందర్శించారు. కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతులు తప్పనిసరిగా బ్యాంక్ లేదా పోస్టాఫీస్‌లో ఖాతా తెరువాలని తెలిపారు. అనంతరం మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలని చెప్పారు. అలాగే రైతు వేదికలో ఎంఏవో ఆర్ శ్రీనివాస్ వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు.

డ్రాగన్ ఫ్రూట్ తోటను సందర్శించిన కలెక్టర్

గన్నేరువరం, ఫిబ్రవరి 20: మాదాపూర్‌లో కళ్లెం గంగవ్వ, కళ్లెం అంజిరెడ్డి ఉపాధిహామీ పథకంలో సాగుచేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి సందర్శించారు. అలాగే జంగపల్లిలో కర్ర అనూష- శ్రీకాంత్ రెడ్డి సాగు చేస్తున్న చామంతి, గులాబీ పూల తోటలను పరిశీలించారు. అనంతరం గ్రామంలో నాబార్డ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫ్లవర్ బొకే తయారీ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీధర్, అడిషనల్ డీఆర్డీవో సంధ్యారాణి, ఎంపీడీవో శంకర్, ఎమ్మార్వో భిక్షపతి, ఏపీఎం స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా మత్స్యగిరీంద్రుడి కల్యాణం


ఎదుర్కోళ్ల ఘట్టంలో పాల్గొన్న ఎంపీపీ సరోజన, ఆలయ చైర్మన్ మల్లారెడ్డి

శంకరపట్నం, ఫిబ్రవరి 20: బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి కల్యాణం మంగళవారం నేత్రపర్వంగా సాగింది. పునర్వసు నక్షత్రం అభిజిత్ లగ్న ముహూర్తాన స్వామివారికి భూదేవి, నీలాదేవితో యాజ్ఞికులు చిమిరాల రామకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వేద పండితులు శేషం మురళీధరాచార్యులు, శేషం మాధవాచార్యులతో కూడిన బృందం వేద మంత్రోచ్చారణల నడుమ అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. వీణవంక మండలం బేతిగల్‌కు చెందిన పద్మశాలీ కులస్తులు వధువు తరపున పెళ్లి పెద్దలుగా వ్యవహరించడం ఆనవాయితీ. కాగా, కల్యాణఘట్టాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తిలకించిపులకించిపోయారు.

తప్పిపోయిన వృద్ధుడికి అండగా

తిమ్మాపూర్, ఫిబ్రవరి 20: కొండగట్టు దర్శనానికి వెళ్లిన వృద్ధుడు తప్పిపోయి రోడ్డు వెంట వెళ్తుండగా అందరూ ఏకమై ఆయనను చేరదీసి కుటుంబసభ్యులకు అప్పగించారు. భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం సీతారాంపూర్‌కు చెందిన కండే మొగిలి సోమవారం రాత్రి కొండగట్టులో స్వామివారిని దర్శించుకుని అనంతరం కుటుంబ సభ్యుల నుంచి తప్పిపోయాడు. దిక్కుతోచని స్థితిలో మొగిలి స్వగ్రామానికి నడుచుకుంటూ వెళ్తుండగా.. నుస్తులాపూర్‌లో గ్రామస్తులు గుర్తించారు. మాజీ సర్పంచ్ రావుల రమేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆకలితో ఉన్న మొగిలిని గమనించిన ఆయన, అన్నం పెట్టి, బస్‌చార్జీ, ఖర్చులకు రూ.వెయ్యి ఇచ్చి, పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ చేరాలు స్పందించి బ్లూకోల్ట్స్ పీసీ నరేశ్‌ను పంపించి వృద్ధుడిని స్టేషన్‌కు తీసుకెళ్లారు. భూపాలపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో మొగిలి కుటుంబ సభ్యులు వచ్చి తీసుకెళ్లారు. అందరూ స్పందించి వృద్ధున్ని కుటుంబ సభ్యుల వద్దకు చేర్పించడాన్ని పలువురు అభినందిస్తున్నారు.

భూఆక్రమణ కేసులో మరొకరి అరెస్టు

రాంనగర్, ఫిబ్రవరి 20: నకిలీ పత్రాలు సృష్టించి భూ ఆక్రమణకు పాల్పడిన ఒలింపిక్ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్‌తో పాటు తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్ సహా మరో ఏడుగురిపై కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో నందెల్లి మహిపాల్‌ను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

ఆలయ వార్షికోత్సవం

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 20: జిల్లా కేంద్రంలోని రాంనగర్ శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి, అభయాంజనేయ స్వామి ఆలయ 20వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాగా, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి-హరిశంకర్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు మల్లికార్జున రాజేందర్, చైర్మన్ చల్ల హరికృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్ ఎల్ బీ ఫలితాలు విడుదల

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 20: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్‌లో నిర్వహించిన ఎల్ఎల్‌బీ 5వ సెమిస్టర్ ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. అలాగే, ఎల్ఎల్‌బీ మూడో సెమిస్టర్ పరీక్ష ఫీజు ఈ నెల 29వ తేదీలోగా చెల్లించాలని సూచించారు. అపరాధ రుసుం రూ. 300తో మార్చి 4వ తేదీ వరకు చెల్లించవచ్చని తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

తిమ్మాపూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, ఫిబ్రవరి 20: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన క్రీడావార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ము